విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సీపీఐ పోరుబాట వాల్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సీపీఐ పోరుబాట వాల్ పోస్టర్‌ను సంతపేట లో సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న టిడ్కో గృహాలు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలని ఆలోచించడం లేదన్నారు. టిడ్కో గృహాలు ఇచ్చిన కొన్నిచోట్ల మౌలిక సదుపాయాలు లేవన్నారు. టిడ్కో గృహాలు వెంటనే పూర్తి చేయాలి మౌలిక సదుపాయాలతో లబ్ధిదారులకు అందజేయాలి అదే విధంగా జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇవ్వాలని, నగరాల్లో 9 అంకణాలు ఇవ్వాలని, పల్లె పట్టణ ప్రాంతాల్లో 12 అంకణాలు ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈనెల 17 నుండి 30 వరకు జగనన్న కాలనీ, టిడ్కో గృహాల లబ్ధిదారుల యొక్క సంతకాల సేకరణ, 30వ తేదీ రౌండ్ టేబుల్ సమావేశం, లబ్ధిదారులను సమకూర్చుకొని ఫిబ్రవరి 6వ తేదీ కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా, 22వ తేదీ విజయవాడలో మహాధర్నా ఈ ప్రజా పోరాటాల్లో ప్రజలు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి రామరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, నందిపోగు రమణయ్య,మున్వర్, మున్నా పాల్గొన్నారు.

రోడ్డు ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : ప్రజలు వాహనాలలో రోడ్డుపై ప్రయాణం చేసే టప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం రహదారి భద్రతా వారోత్సవాల గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికారులు జాగ్రత్తలు తెలుపుతున్నప్పటికీ వాహనదారులు అజాగ్రత్తగా వాహనాలను నడిపి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సుందరరావు, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, రూరల్ సిఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కావలి : స్థానిక రైల్వే జీఆర్పీ పరిధిలోని నెల్లూరు - పడుగుపాడు రైల్వే స్టేషన్ ల మధ్య 25 నుండి 30 సంవత్సరాలు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడని కావలి జీఆర్పీ ఎస్సై టి.అరుణ కుమారి బుధవారం తెలిపారు. కె.ఎం.నంబర్ 176/32-34 పోస్ట్ ల మధ్య దిగువ లైన్ లో వెళ్తున్న నారాయణాద్రి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలు కింద పది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. మృతుడు ఎరుపు రంగు ఫుల్ హాండ్స్ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులకు తెలపాలని ఆమె కోరారు.

విశ్వనాథ్ పర్యటనను విజయవంతం చేయండి

- మహాజన సోషలిస్టు పార్టీ
నియోజకవర్గ ఇంచార్జ్ ఏసురత్నం

విశాలాంధ్ర - కావలి : జనవరి 21వ తేదీ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై.కె.విశ్వనాథ్ పర్యటన ను మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు ఎంఆర్పీయస్ నాయకులు, మాదిగ ఉద్యోగ సంఘాలు జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏసురత్నం పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈ నెల 11వ తేది ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బెంగళూరులో జాతీయ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ రెండు రాష్ట్రాల నాయకులు, ఎమ్మార్పిఎస్ నాయకులు, మాదిగ ఉద్యోగ సంఘాలు పాల్గొని పలు అంశాలపై చర్చించారన్నారు. రాష్ట్ర మహాజన పార్టీ అధ్యక్షుడుగా డాక్టర్ వై.కె. విశ్వనాథ్‌ను మందాకృష్ణ మాదిగ నియమించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడుగా విశ్వనాథ్ జిల్లా పర్యటనలు చేస్తున్నారని ఈ నెల 21న మన జిల్లాకు విచ్చేస్తున్నట్లు తెలిపారు.

గొబ్బెమ్మల పండుగ సంబరాల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని పెన్నా నది ఒడ్డున జరిగిన గొబ్బెమ్మల పండుగ కార్యక్రమానికి నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ జెడ్.పి. చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎం.ఎల్.సి.అభ్యర్థులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి మంచి జరిగి ఆ భగవంతుని ఆశీస్సులు వుండాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు షేక్ అస్మ, గుంజి జయలక్ష్మి, ఓబిలి రవిచంద్ర, శ్రీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, ఏ.పి. ఆగ్రో డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైసిపి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి టిడిపిని ప్రారంభించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో బుధవారం కావలి పట్టణ మద్దూరుపాడు 1వ వార్డు అడవి రాజుపాలెం నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుతగా అక్కడి మహిళలు హారతులు ఇస్తూ సుబ్బానాయుడు కు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమాన్ని అడవిరాజుపాలెంలో మొదలుపెట్టడం చాలా ఆనందంగా ఉందని, ఇక్కడి ప్రజలను చూస్తుంటే తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమనే ధీమా కనిపిస్తుం దన్నారు. నందమూరి తారక రామారావు బిక్ష వల్లే తెలుగుదేశం పార్టీలో మేమంతా కొన సాగుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఎల్లప్పుడూ ఉండాలని, ముందుచూపుతో ఆలోచించి నందమూరి తారక రామారావు పసుపు రంగుతో పార్టీ చిహ్నాన్ని, కండువాను తయారు చేశారని, ఈ కండువా ధరించి పేద ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకొని, మీ అండగా ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.

కాకర్ల సురేష్ ట్రస్టు ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర- కొండాపురం: మండల వ్యాప్తంగా 16 టీములు పాల్గొన్న క్రికెట్ టోర్న మెంటు ను కాకర్ల చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టోర్నమెంట్ లో భాగంగా ఈ నెల 18న కొండాపురం మండలం, తూర్పు యర్రబల్లి పంచాయతీ హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఫైనల్ కు చేరుకున్న స్టార్స్ టీం, వెటరన్స్ టీంల మధ్య మ్యాచ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. చివరికి స్టార్స్ టీం విజేతగా నిలిచి కప్ కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్ గెలిచిన స్టార్స్ టీంకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోజేపల్లి శ్రీకాంత్ , శ్రీకాంత్,బాలకృష్ణ ,మోజేపల్లి కొండలరావు, నాయ కులు కాకర్ల వెంకట్ పెద్ద ఎత్తున క్రికెట్ ప్రేమికులు పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ సీఎం జగనే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కోవూరు: జగన్ కు ఉన్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతి పక్షాలు, విపక్షాలు ఏకమైన రెండో సారి సీఎం జగన్ మోహన్ రెడ్డే నని మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పోతిరెడ్డి గ్రామంలో అభి వృద్ధి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో మాట్లాడుతూ నాడు నేడు కింద ప్రాథమిక ఉన్నత పాఠశాల మౌలిక అభివృద్ధి కోసం 24లక్షల రూపాయలతో నిర్మించిన దానిని ప్రారంభించారు. నుడా 50లక్షలు నిధులతో నిర్మించిన సైడు కాలవలు, ను ఎమ్మెల్యే ప్రారంభం చేసారు, ఎంపీ ఆర్ క్రిష్టయ్య ఇచ్చిన 15లక్ష లు నిధులతో సీసీ రోడ్లు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి, ఎఎంసి చైర్మెన్ రాధాకృష్ణా రెడ్డి, సర్పంచ్ వాణి, గంగ వరం సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ మోషా, పాల్గొన్నారు.

రాజ్ కుమార్ చౌదరి రక్తదానం

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి 21వ సారి రక్తదానం చేశారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణంలోని ట్రంక్ రోడ్డు వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన మరో నలుగురి జీవితాలను కాపాడవచ్చునని తెలిపారు. యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చేపట్టిన ఈ రక్తదాన కార్యక్రమం ప్రాణాపాయంలో ఉన్న ఎంతో మందిని తిరిగి బ్రతికిస్తుందని తెలిపారు. యువత రక్తదాన ఉద్యమంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పొట్లూరి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, యేగూరి చంద్రశేఖర్, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, కార్యదర్శి జ్యోతి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పూజలు

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కావలి పట్టణ మద్దూరుపాడు 1వ వార్డు ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. కావలి నియోజకవర్గానికి టీడిపి ఇన్చార్జిగా మాలేపాటి సుబ్బా నాయుడు చేస్తున్న కృషిని అభినందించారు. బుధవారం నుండి సుబ్బా నాయుడు కావలి నియోజకవర్గంలో చేస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం దిగ్విజయం కావాలని ఆయన కోరారు.

ఎన్టీఆర్ కు ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి : నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలలు వేసి, ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని సుబ్బానాయుడు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తుమ్మలపెంట సెంటర్ లోని నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద బుధవారం 27వ వర్ధంతి కార్యక్రమాన్ని కావలి రూరల్ మండల టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు హాజరై నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వ్యవసాయశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వ్యవసాయం, సహకార, మార్కెటిం గ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, పౌరసరఫరాలు, వినియోగ దారుల వ్యవహారాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎం వి యస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారు ఐ తిరుపాల్‌రెడ్డి, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ (ఎఫ్ఏసీ) వై మధు సూదన్‌రెడ్డి, మార్కెటింగ్, సహకారం ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి, పౌరసరఫరాలశాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ అండ్ ఎండీ జీ వీరపాండ్యన్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ ఎం విజయ సునీత, వ్యవసాయ శాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ జీ శేఖర్ బాబు, ఏపీ మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే, ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఎ విష్ణువర్ధన్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ టీడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ ఇంచార్జ్ షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ మీడియా టీడీపీ కోఆర్డినేటర్ 11వ క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్ సూచన మేరకు నందమూరి తారక రామారావు 27 వ వర్ధంతి వేడుకలు సౌత్ మోపూర్, ఆమంచర్ల, కందమూరు., కొత్తవెల్లంటి, పాతవెల్లంటిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెల్లూరు రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు పముజుల ప్రదీప్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి రైతు కార్యదర్శి అన్నం సుధాకర్ గౌడ్, సౌత్ మోపూర్ గ్రామ అధ్యక్షుడు రామయ్య, ఆమంచర్ల టిడిపి గ్రామ అధ్యక్షులు కొమ్మి హర్ష, నెల్లూరు రూరల్ టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు నంబూరి వెంకట రమణమ్మ, నెల్లూరు రూరల్ టీడిపి రైతు కార్యదర్శి కొమ్మి శివాజీ, కం దమూరు గ్రామ టిడిపి అధ్యక్షులు సింహాద్రి. నెల్లూరు రూరల్ టిడిపి రైతు కార్యదర్శి పెద్ద పెంచలయ్య తదితరులు ఎన్‌టిఆర్ సేవలను ప్రశం సించారు. అనంతరం సౌత్ మోపూర్, ఆమంచర్ల, పాత వెల్లంటి గ్రామం నాయకులు నెల్లూరు ఎన్టీఆర్ భవన్ కార్యాలయంలో శివకుమార్, మల్లికార్జున, మహేంద్ర, మస్తానయ్య, పాదర్తి నరసయ్య, సుధాకర్, తిరుమల, రవికుమార్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు, ఎన్టీ రామారావు అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నెల్లూరు: నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని కందుకూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వేల సంఖ్యలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు హాజరై నివాళులర్పించారు. ముందు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకులు కుసుమకుమారి, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, ఇతర నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనం తరం అక్కడి నుంచి నేతలు, కార్యకర్తలంతా ర్యాలీగా వెంగమాంబ కళ్యాణ మండపం చేరుకున్నారు. ఇటీవల కందుకూరు దుర్ఘటనలో ప్రాణాలు కోల్పో యిన 8 మంది పార్టీ కార్యకర్తలకు ముందుగా నివాళులర్పించారు. అక్కడే ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను ఇంటూరి నాగేశ్వం రావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ త్వరలోనే కందుకూరులో అన్నా క్యాంటీన్ ను ఏర్పాటు చేయ బోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దివి శివరాం, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ప్రసం గించారు. టిడిపి మండల అధ్యక్షులు, పలువురు సీనియర్ నేతలు ఎన్టీఆర్ గురించి మాట్లా డారు. అంతకుముందు వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు చేయగా, ప్రార్థనలు చేసిన వారిని శాలువాలతో నేతలు సత్కరించారు.

251 మంది రక్తదానం

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వెంగమాంబ కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రికార్డు స్థాయిలో 251 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సహా పలువురు మండల పార్టీ అధ్యక్షులు, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి నేతలు రక్తదానం చేశారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున వచ్చిన మెడికల్ సిబ్బందిని ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం ఇతర నేతలు అభినందించారు. మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది కూడా ఇద్దరు నేతలను సత్కరించి మేమెంటోలు అందజేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి దగ్గరకు ఇంటూరి నాగేశ్వరరావు వెళ్లి, వారితో మాట్లాడి అభినందించారు. రక్తదానం చేసిన వారిలో 15 మంది మహిళలు ఉండటం విశేషం.

తోపుడు బండి అందించిన ఇంటూరి

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో, లింగసముద్రం మండలం చినపవని గ్రామానికి చెందిన జిడ్డి గోవిందమ్మకు, ఇంటూరి నాగేశ్వరరావు తోపుడు బండి అందజేశారు. ఈ సందర్భంగా గోవిందమ్మ దంపతులు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. లింగసముద్రం మండలం చినపవని గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు వైసీపీని వీడి, ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమాలలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీ నరసింహం, వేముల గోపాల్ రావు, జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నరేంద్ర, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్యమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర -జలదంకి: ఎన్టీఆర్ 27వ వర్ధంతి మండల కేంద్రమైన జలదంకి లో టిడిపి కన్వీనర్ పులిగుంట మధు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ రాజకీయాన్ని అందరికీ పరిచయం చేసిన నేత ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత వంటేరు జయచంద్రరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్, మాజీ కన్వీనర్ ఉదయగిరి రైతు నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, కొర్రపాటి రామారావు, రవి, ప్రవీణ్, పచ్చ పెంచలనాయుడు, వింత సుబ్బారెడ్డి, సురే శేషారెడ్డి, కొత్తపాలెం నాయకులు వెంకటేశ్వర్రెడ్డి , ఎన్టీఆర్ అభిమానులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చామదుల గ్రామంలో పార్టీ నాయకులు మునగాల వెంకటేశ్వర్ రెడ్డి, తిరుమలరెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామ పార్టీ నాయకులతో కలిసి భారీగా అన్నదానం నిర్వహించారు. ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కలిగిరిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో జలదంకి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏగూరి రఘు రక్తదానం చేశారు. జలదంకి మండలం నుంచి పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిగిరి లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు.

విశాలాంధ్ర-నెల్లూరు: అల్లూరు పాత బస్టాండు కూడలి వద్ద నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను బుధవారం బీద గిరిధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసరెడ్డి, బుల్ల కృష్ణారెడ్డి కృష్ణ, చైతన్య, రమణయ్య, పెను మల్లి శ్రీనివాసరెడ్డి, షేక్ రఫీ, మాలిక్, జంపాల, నాగయ్య, జగన్ పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ఆకిలి వలస పంచాయతీలోని ఓబులాయ పల్లి గ్రామంలో టీడీపీ గ్రామ కమిటీ సమావేశం గ్రామ టిడిపి అధ్యక్షులు కొండ్లపూడి శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడు తు మాట్లాడుతూ 2019 అసెం బ్లీ ఎలక్షన్లో టీడీపీ కి ఓబులాయ పల్లిలోని 53వ బూతులో గతంలో మంచి రిజల్ట్ వచ్చిందని, రాబోయే ఎలక్షన్లలో వైసిపి ప్రభుత్వం పైన వ్యతిరేక తతో ఈసారి మెజార్టీఓట్లులీసు కురావాలనితెలియజెసారు. ప్ర ధాన కార్యదర్శి మురాల రత్న య్య మాట్లాడుతూ ఓబులా య పల్లి గ్రామంలో కొంతమంది వైసీపీ, బిజెపి లీడర్లు వచ్చిపార్టీ లో ఒక్క ఎలక్షన్ కూడా పనిచే యకుండా మేమే టిడిపి లీడర్ల మని చెప్పుకుంటూ గ్రామంలో గ్రూపులు చేస్తు, పక్క పంచాయి తీ లీడర్లను తీసుకొచ్చి ఇతనే మన లీడర్ అని చెప్పూ అలిగేష న్ చేస్తున్నారని, గతంలో ఇటు వంటి కార్యక్రమాలు చేసినందు కు పార్టీ తీసుకున్న చర్యలు గు ర్తు చేస్తూ గ్రూపులు చేయడం మంచిది కాదని, కలిసి వస్తే క లుపుకొని పోతామని, కలిసి పనిచేస్తే మంచి మెజార్టీ తీసుకొచ్చి కురుగొండ్ల రామకృష్ణ ఎమ్మె ల్యే అభ్యర్థిగా గెలిపించుకుందామన్నారు.ఈ కార్య క్రమంలో గ్రామ టీడీపీ ఎస్సీ సెల్, ఎస్టి సెల్, బీసీ సెల్ అధ్యక్షులు మరియు రాపూరు మండల మైనార్టీ సెల్ ట్రెజరర్ షేక్ షబ్బీర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకచర్లవేమయ్య, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షు లు యాకసిరి పుల్లయ్య, తెలు గు యువత అధ్యక్షులు గుండ వోలు నాగరాజు , ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నవీన్, ఐటీడిపి చిడదల రంగారావు, బూతు కన్వీనర్లు, సెక్షన్ ఇంచార్జిలు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల గురించి మాట్లాడే అర్హత టీడీపీకి లేదు: వైసీపీ

విశాలాంధ్ర -కోవూరు: టీడీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనుచరులు చెముకుల చైతన్య బీసీల పట్ల స్పందించని అతనిపై టీడీపీ వారే ఆడియో వైరల్ చేస్తే ఈరోజు బీసీలు గుర్తుకు రావడం విడ్డురంగా ఉందని, పైగా స్థానిక ఎమ్మెల్యే ను వైసిపి నాయకులను బహిర్గతం తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వైసిపి బీసీ సెల్ కోవూరు అధ్యక్షులు కేతా మల్లికార్జున్ అన్నారు ఇదేవిదంగా కృష్ణ చైతన్య చవా కులు కురి పిస్తే వైసిపి తగిన గుణ పాఠం చెపుతానని మల్లి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తురకా భాస్కర్ మండలం కార్యదర్శి పన్నెం సుధాకర్ బీసీ నేతలు మస్తాన్. మునెయ్య, రమేష్, బాలాజి పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-కొండాపురం:మండలం లో ఆదిమూర్తిపురం,ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు నివాళులర్పించారు. గ్రామాలలో నందమూ రి తారక రామారావు 27 వ వ ర్ధంతి వేడులను ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాకర్తలతో బుధవారం ఉదయం నందమూరి తారకరామా రావు చిత్రపటానికి పూల మాలలు వేసి ' ఎన్టీఆర్ అమర్ రహే, ఎన్టీ ఆర్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తలపనేని లక్ష్మీనారాయణ , నెల్లూరు పార్లమెంట్ రైతు కార్యదర్శి పోలేని రమేష్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి నవీన్ నాయకులతోపాటు ఉన్నారు. టిడిపి నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - లింగసముద్రం : నందమూరి. తారకరామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన లింగ సముద్రం గ్రామంలో కోటయ్య తాత సమాధి దగ్గర బుధవారం సాయంత్రం 7 గంటలకు మండల టిడిపి ఆధ్వర్యంలో సంస్మరణ సభ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షుడు వేముల గోపాల్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కందుకూరు నియోజక వర్గ టిడిపి ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం, గోపాల రావు, అడపా. రంగయ్య, మద్దెల రామారావు లతో బాటు పలువురు నేతలు ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.నాగేశ్వర రావు, మాజీ సర్పంచ్ కే.కొండయ్య లతో బాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కోవూరు: నందమూ రి తారక రామారావు ఆశయం నెరవేర్చడానికే రాబోయే రోజుల్లో టీడీపీ అధికార రంలోకి వస్తుందని నెల్లూరు టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా గంగవరం లో అన్నదానం జరిగింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అన్నదానం దాతగా బుధవరపు శివ కుమార్ వ్యవరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలో బొల్లినేని క్యాంపు కార్యాలయం లో ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, మాజీ మంత్రి వర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడులను ఘనంగా నిర్వ హించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కంభం విజయ రామిరెడ్డి, చెంచుల బాబు యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి రాఘవేంద్ర,మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు చంద్రమౌళి, తాతయ్య, ప్రధాన కార్యదర్శి వెంగపనాయుడు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -కోవూరు: ఎన్టీఆర్ 27వ వర్ధంతి కోవూరు లో బుధవారం ఘనంగా జరిగింది, కోవూరు టీడీపీ ఇంచార్జి పోలం రెడ్డి దినేష్ ఆధ్వర్యంలో భారీ అన్న దానం, ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కోవూరు టీడీపీ మండలం అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, పట్టణం అధ్యక్షులు. నాటక రాణి వెంకట్, ఫైరోజ్, శ్యాం, యుద్ధన పూడి నాగ రాజు, బాల రవి, బెల్లం కొండ విజయ్, మురళి, యాకసిరి వెంకటరమణ మ్మ చౌటూరి రవి, మారు బోయిని వెంకటేశ్వర్లు, షేక్ ఖాజా, దండూరి ప్రసాద్ నల్లపనేని సింహాద్రి చెక్క మదన్ మోహన్, నాగేశ్వరరావు, ముసలి సుధాకర్, పొబ్బారెడ్డి కొల్లారెడ్డి సునీల్ రెడ్డి అంగీ రేకులు కృష్ణ. చిరంజీవి సుదీర్ రవిచంద్ర పాల్గొన్నారు.

జెవివి కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - కావలి : పట్టణ జన విజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం స్థానిక రవి నర్సింగ్ హెూమ్ నందు జన విజ్ఞాన వేదిక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, పాపిశెట్టి జానకిరామ్ మాట్లాడుతూ కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్ పాఠశాలల క్విజ్ పోటీలకు జన విజ్ఞాన వేదిక సంపూర్ణ సహాయ సహకారాలు అందించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తీర్మానించారు. సమాజంలో డాక్టర్లు ప్రత్యక్ష దైవాలని, కావున వారు నిర్వహించే ఈ క్విజ్ పోటీల్లో జన విజ్ఞాన వేదిక కూడా భాగస్వామ్యం కావడం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఐ.ఎం.ఏ. సభ్యుల సహకారం కావలి పట్టణ జనవిజ్ఞాన వేదికకు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఐ.ఎం.ఏ., సంయుక్త సేవా సంస్థ సంయుక్తంగా రెండు నెలలకోసారి నిర్వహించే మెడికల్ క్యాంప్ నకు సహకారం అందించాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 28వ నిర్వహించే సైన్స్ దినోత్సవం కు 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' తీర్మానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీ అభ్యర్థులైన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థి పి. బాబురెడ్డి, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి ఎం. వెంకటేశ్వరెడ్డి లకు తమ మద్దతు తెలియజేస్తూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి. సుబ్బరామశర్మ, కార్యవర్గ సభ్యులు జి. కళ్యాణి, బండికోటి. చలపతిరావు, ఆళ్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

విశాలాంధ్ర - కావలి : రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు నెలకొన్నాయని, భావ స్వేచ్ఛ లేదని, నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణానికి విచ్చేసిన ఆయన ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుగపురుషుడు, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక యైన ఎన్టీఆర్ ను దేశ, విదేశాల్లో స్మరించుకుంటున్నారని అన్నారు. సమాజంలోని బడుగు, బలహీన, పేద ప్రజలను రాజకీయాల్లోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 40 ఏళ్ల తరువాత దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని, చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా చేసుకుంటే గాని, రాష్ట్రం గాడిలో పడుతుందని, ప్రజల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు ఏమి జరిగిందో తెలిపే విధంగా ఇంటింటికి వెళ్ళే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరు కావలి పట్టణంలో సుబ్బనాయుడిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ అలేఖ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, యేగూరి చంద్రశేఖర్, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, కార్యదర్శి జ్యోతి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా నిలవడంలో సేవా సంస్థలు చొరవ చూపాలి

- ట్రాన్స్ కో డి.ఇ విజయ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - కావలి : మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో, మహిళా లోకానికి అండగా నిలవడంలో ప్రతి సేవా సంస్థ చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ట్రాన్స్ కో డి.ఇ విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. చేతన ఫౌండేషన్ సహకారం తో శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి ఫిజియోథెరపీ కళాశాల లో బుధవారం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి.ఇ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళాభ్యుదయానికి సేవా సంస్థలు ఇచ్చే సహకారం సమాజాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటికి ఒకరు కష్టపడే రోజులు కావని, అవకాశం ఉన్నంత వరకు ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాన్ని చూపాలని, ఈ క్రమంలో మహిళా లోకానికి కుట్టు మిషన్ల పంపిణీ తో చేతన ఫౌండేషన్, శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ అండగా నిలవడం అభినందనీయమన్నారు. మహిళ ఆనందంగా ఉండే సమాజమే అభివృద్ధి చెందుతుందని, ఈ దిశగా మహిళ సంక్షేమం కు చేతన ఫౌండేషన్, శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి లు చేస్తున్న కృషి మార్గదర్శనీయం అని మహిళా ఎస్సై ఆదిలక్ష్మి కొనియాడారు. రోటరీ క్లబ్ సీనియర్ సభ్యుడు డాక్టర్ మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధి వెనిగళ్ల వెంకటేశ్వరరావు, సునీల్ రెడ్డి లు 15 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేతన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో కావలి శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి తో కలిసి రెండవ సారి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆపన్నులకు అండగా తమ వంతు సేవలు ముమ్మరం చేయనున్నట్లు సందీప్ రెడ్డి తెలిపారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భద్రంగా ప్రయాణించడంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణాలు నిర్వహించే వారు వారి విలువైన జీవితాలను, వారిపై ఆధారపడి ఉండే వారిని గుర్తు చేసుకుంటూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సోమశిల ఎస్ఐ భోజ్యానాయక్, మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథరెడ్డి, ఏఎస్ పేట ఎస్ఐ నరేష్ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణపై ఎమ్మెల్యే ఆరా తీశారు.

వైసీపీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర- రాపూరు: మండల వైసీపీ జిల్లా నాయకులు, మండల వ్యవసాయ మార్కెటింగ్ మాజీ చెర్మన్ పాపకన్ను మధుసూధనరెడ్డి, మండల వైసిపి నాయకులు దందోలు నారాయణ రెడ్డి, కాలం నాటి మధుసూదన రెడ్డి, నాయకులతో వెంకటగిరి టౌన్ లో వైసీపీ క్యాంప్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ స్టేట్ కమ్యూనిటీకి చైల్డ్ డెవలప్మెంట్ చెర్మన్, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెంకటగిరి సమన్వయకర్త, వెంకటగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి నేదురు మల్లి రాంకుమార్ రె డ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో తలపె ట్టిన వేంకట గిరి టౌన్ లో వైసీపీ క్యాంప్ కార్యాలయ భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల వైసీపీ నాయకులు ఏపూరు సుబ్బా రెడ్డి, పులిగిలపాడు పోలయ్య, ప్రసాద్ రెడ్డి, రేవూరు వరయ్య, కేత అనిల్ కుమార్ రెడ్డి , మునగాల వెంకటాపురం విజయ్, గంగిరెడ్డి శ్రీరాముల రెడ్డి, బత్తిన సంజీవరెడ్డి, కోపల్ల ఎల్లయ్య మొరంరెడ్డి, రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం చాబోలు గ్రామంకి చెందిన వైసీపీ యువనేత దుగ్గిరెడ్డి కృష్ణ ప్రసాద్ రెడ్డి విక్రమ్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో సంక్రాతి పండుగ సందర్భంగా చాబోలు, వెంకటాపురం గ్రామాలలో ముగ్గుల పోటీలు, కోలాటం, డాన్స్ పోటీలు, రన్నింగ్ పోటీలు, లెమన్ అండ్ స్పూన్ ఆటలు,మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు నిర్వహించారు. ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ క్రీడలు మానసిక ఉల్లాసంను కలిగిస్తాయని, క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తిని, నాయకత్వ లక్షణాలను పెంపెందించుకోవచ్చని తెలిపారు. సంక్రాతి పండుగను సొంత గ్రామంలో జరుపుకున్నంత ఆనందం ఇంకెక్కడా దొరకదని కృష్ణ ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఉగాది నాటికి నిర్దేశించిన గృహాలు పూర్తి కావాలి: ఆర్డిఓ

విశాలాంధ్ర- బిట్రగుంట:ఈ ఉగాది నాటికి మండలంలో 330 గృహ నిర్మా ణా లు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారు లను కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనా నాయక్ ఆదేశించారు. జగనన్న సొంత ఇంటి కల సహకారంలో భాగంగా బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట కడనూతల బోగోలు లోని మూడు లేఔట్లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన గృహాలు ఎలాంటి లోపాలు లేకుండా ఆయా శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గృహనిర్మాణ శాఖ డి ఈ రంగ వరప్రసాద్, ఉపాధి హామీ కావలి క్లస్టర్ ఏపీ డి మృదుల , మండల తహశీల్దార్ ఆనాటి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో గోవిందరావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటయ్య, ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాసులు, ఏపిఎం నాగమణి , ఇంజనీరింగ్ సహాయకులు ఉన్నారు.

20, 21న గడప గడపకు మన ప్రభుత్వం: ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు పంచాయతీలో ఈ నెల 20, 21న ఉదయం 8.30గంటలకు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8.30 గంటలకు పోకూరు గ్రామంలో ప్రారంభమయ్యే ఈ కార్యక్ర మా నికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి హాజరవు తారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు వారు పొందిన సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తూ, పొందిన పథకాల బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందించి, సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టనున్నారని ఆయన తెలిపారు. కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పకుండా హాజరు కావాలన్నారు. ఎవ్వరికి ఎలాంటి సెలవులు, మినహాయింపు లేదన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ , సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ఎస్పి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈ నెల 22నజరగబోయే ఏపిఎస్ఎల్పిఆర్బి కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ పరీక్షా పత్రాలు భద్రపరచే కోవూరు, కావలిలో స్ట్రాంగ్ రూములను ఎస్పి విజయరావు బుధవారం పరిశీలించారు. సిసి కెమెరాల ఏర్పాటు, పని తీరును పరిశీలించారు.కళాశాలల చుట్టుపక్కల ఏర్పాటు చేసిన భద్రతను యస్.పి స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను పరిశీలించి, కోఆర్డినేటర్స్ పోలీస్ అధికారులకు, రక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు.స్ట్రాంగ్ రూముల వద్ద ఆర్మడ్ గార్డ్ ను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించేలా తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట అడిషనల్ ఎస్పి పలువురు డీఎస్పీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాపూరు: విశాలాంధ్ర నూతన సంవత్సరం క్యాలెండర్‌ను టిడిపి రాపూరు మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక విశిష్టతను వివరించి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాపూరు మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్, పార్లమెంట్ అధికార ప్రతినిధి ను వ్వల శివరామకృష్ణ, టీడీపీ నియోజక వర్గ రైతు ప్రధాన కార్యదర్శి బోమ్మిరెడ్డి రవీంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఖాజా మోహిద్దిన్, మండల మహిళా అధ్యక్షురాలు రవణమ్మ, తెలుగు యువత ఉపాధ్యక్షులు అహమ్మద్, పట్టణ ఉపాధ్యక్షు లు గజరావేణు, బిసి ఉపాధ్యక్షులు సంకల పాపయ్య, మైనార్టీ అధ్యక్షులు గౌస్ బాషా, రాజా, బత్తుల సాయి, పరందామిరెడ్డి, నాయకులు, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ప్రతి పక్షాలకు సైతం అందుతున్న సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం బోగోలు మండలంలోని సిద్దవరంలో కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏదైనా సంక్షేమ కార్యక్రమం అమలు జరిగిందంటే కేవలం ఆ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే అందేదని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పార్టీలకతీతంగా ప్రతిపక్షాలకు సైతం సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రజలలో ప్రభుత్వం నుండి పొందిన లబ్ది తాలూకు ఆనందం గడపగడపకు వెళ్ళినప్పుడు వారి ముఖాలలో స్పష్టంగా కనపడుతోందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతి ఇంటికి తిరిగిన ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బోగోలు మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, సర్పంచ్ వెంగమ్మ, ఎంపీడీవో గోవిందరావు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం సిద్ధవరం లోని అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ గోవిందరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని కోడిగుడ్ల నిల్వలు, బాలా మృతం, చిన్నపిల్లలు, గర్భవతులు , బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆయన పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవాలని లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అంద జేయాలని కార్యకర్త సుభాషినికి సూచించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భవతులు , బాలింతలకు అందించే వైద్య సేవలు క్రమం తప్పకుండా చేయించాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అంగనవాడి వైద్య సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పలు కార్యక్రమాల్లో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం చౌదరి పాలెం గ్రామానికి చెందిన మారెళ్ళ నాగేశ్వరరావు ఉత్తర క్రియల కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం పాల్గొన్నారు. నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. మారెళ్ళ భాస్కర్ కుటుంబ సభ్యులను సుబ్బానాయుడు కలిసి కాసేపు ముచ్చటించారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు
పోస్టర్లు, బ్యానర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వేగం కన్నా ప్రాణం మిన్న అనేది కేవలం నినాదం మాత్రమేకాదని, అందరూ ఆచరించవలసిన ముఖ్యమైన విధానమని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారా యణమ్మ పేర్కొన్నారు. ఈ నెల 18 నుండి 24 వరకు జరుగబోవు జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు సందర్భంగా బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్పార్ శంకరన్ హాల్లో ప్రచార పోస్టర్లను, బ్యానర్లను డిఆర్ఓ ఇతర అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రహదారి భద్రత నిరంతర బాధ్యతని ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించు కుంటున్నామన్నారు. రోడ్డుపైకి వచ్చే ప్రతి ఒక్కరూ బాధ్యతగా రహదారి నిబంధనలను తెలుసుకొని ప్రమాదాలు జరగకూడదనే ధ్యేయంతో ప్రవర్తించాలన్నారు. ముఖ్యంగా యువతీ యువకులు అతివేగంతో బైకులు నడపడం అనర్థదాయకమని, వేగం కన్నా ప్రాణం ముఖ్యమని గుర్తించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం మరీ ప్రమాదకరమన్నారు. ఇంచార్జి ఉప రవాణా కమిషనర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. జిల్లాలో గత సంవత్సరంలో 892 ప్రమాదాలు జరిగాయని అందులో 373 మంది మరణించారని, 988 మంది అంగవైకల్యం చెందారన్నారు. కుటుంబంలో ఇంటిపెద్ద మరణిస్తే ఆయా కుటుంబాలు చిన్నాభిన్న మవుతాయని, అదే సమయంలో యుక్త వయసులో ఉన్న పిల్లలు మరణిస్తే ఆయా తల్లిదండ్రుల రోదన అలవికానిదన్నారు.ఇంచార్జి ప్రాంతీయ రవాణా అధికారి మురళీమోహన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపరాదని, సీట్ బెల్ట్ ధరించకుండా డ్రైవింగ్ చేయడం నేరమని, సరుకు రవాణా వాహనాల్లో ప్రయాణం మరింత ప్రమాదకరమని తెలియజేస్తూ హెల్మెట్ ధరించటం ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుల బాధ్యతన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య , ట్రాఫిక్ డి.ఎస్.పి అబ్దుల్ సుభాని, ఆర్ అండ్ బి,పిఆర్, ఎన్‌హెచ్ఎఐ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నందమూరి తారక రామారావు 27 వ వర్ధంతి వేడుకలు ఆత్మకూరులోని పాత బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళ కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, ఆత్మకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు రూరల్ మండలం అధ్యక్ష, కార్యదర్శులు సుంకర పెంచల చౌదరి,కేతా విజయభాస్కర రెడ్డి, ఆత్మకూరు వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఎన్‌టిఆర్ సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టీడీపీ తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, చెరుకూరు పద్మావతమ్మ, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మద్దినేని నారాయణ, నెల్లూరు 22 వ వార్డ్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, మాదాల మస్తాన్ నాయుడు, చెరుకూరు తిరుపతి నాయుడు, రామారావు, వజ్రమ్మ, కోటేశ్వరి, సుశీల పయ్యావుల మారుతి నాయుడు, తోడేటి వెంకటయ్య, తాటిపర్తి పెంచలయ్య, ప్రవీణ్, శ్రీకాంత్ నారాయణ, నాగినేని పెంచలయ్య నాయుడు, సంద్ర శ్రీధర్ నాయుడు, గోరి షబ్బీర్ ,సబ్జాన్, పాలేటి శేషారెడ్డి, మారేళ్ల శంకర్ రెడ్డి, చలమల వెంకటసుబ్బా రెడ్డి, చలమల రమణారెడ్డి పాల్గొన్నారు.

వెంకటాచలం టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజాయాదవ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్ నాయు డు, టిడిపి మండల నాయకుల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి 'జోహార్ ఎన్టీఆర్' అంటూ టీడీపీ నాయకులు, కార్య కర్తలు, ఎన్టీఆర్ అభిమానులు నినా దాలు చేశారు. సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిని అధి కారంలోకి తెచ్చేందుకు అందరం కలిసి కట్టుగా కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయ కులు, ఎన్టీ రామారావు అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో నర్తకి సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ, టీడీపీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నందమూరి తారక రామా రావు 27వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు టీడీపీ జిల్లా కార్యాలయంలోని ఆయన విగ్రహానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, చేజెర్ల ఘన నివాళులర్పిం చారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు, భవిష్యత్ తరాలను కాపా డుకునేందుకు లోకేష్ బాబు జనవరి 27న యువగళం కార్యక్రమానికి శ్రీకారం చుట్ట నున్నారన్నారు. నందమూరి అభిమానులు, టీడీపీ కుటుంబ సభ్యులు ప్రజలందరికి మన భవిష్యత్తు కోసం నారా లోకేష్ యువగళంతో మన అందరం గళం కలపాలన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలోనే కాదు, దేశం, ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నారా భువనేశ్వరి పర్యవేక్షణలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పెద్దఎత్తున రక్తదాన శిబిరాలు కొనసాగు తున్నాయన్నారు.

విశాలాంధ్ర - మనుబోలు: స్థానిక వీరభద్ర దేవాలయం వద్ద నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని బుధవారం ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భం గా టిడిపి అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పచ్చి పాల రామిరెడ్డి, పొన్నూరు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఇదే సమయంలో పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి టిడిపి జెండాను ఎగరవేశారు. 'ఎన్టీఆర్ అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సానే వెంకట రమణయ్య, కలికి రమేష్ రెడ్డి, వెంకటరమణయ్య, కోటిరెడ్డి, ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలో పలు గ్రామాలలో టీడీపీ వ్యవస్థాపకులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా రాపూరు మండల హెడ్ క్వార్టర్ రాపూరు పట్టణం సెంటర్ లో టీడీపీ మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర రెడ్డి, ప్రత్యక్ష పర్యవేక్షణలో, పట్టణాధ్యక్షులు షేక్ ముక్తార్ ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంట్ అ ధికార ప్రతినిధి నువ్వల శివ రామకృష్ణ పాల్గొని వర్ధంతిలో మండల టీడీపీ నాయ కులు, కార్యకర్తలతో బుధవారం ఉదయం 10 గంటలకు రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి 'ఎన్టీఆర్ అమర్ రహే, ఎన్టీ ఆర్ జిందాబాద్..' అంటూ నినాదాలు చేశారు. టెంకాయలు కొట్టి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజవర్గ రైతు ప్రధాన కార్య దర్శి బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, ఆలయ మండల ఉపాధ్యక్షులు ఖాజామోహదిన్, సీనియర్ నా యకులు ప్రకాష్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మండల నాయకులు వెంకట రామిరెడ్డి, నరసింహు లు, పట్టణ ఉపాధ్యాయులు గజ రా వేణుగోపాల్, పాపయ్య, తెలు గు యువత ఉపాధ్యక్షులు అహ్మద్ , మండల మైనార్టీ అధ్యక్షులు గౌస్ బాషా, ఉపాధ్యక్షులు రెహమాన్, భూపతి నరసింహులు,మహేష్ బత్తల సాయి, బా లయ్య, లతీఫ్, రసూల్, రాజా సికిందర్, ఫైరోజ్, వసంతరావు పిల్ల కదుపు నరేంద్ర, కరీమా, కే గోపి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మర్రిపాడు: మండలం చిన్నమ్మాచ్చునూరు, కంద్రిక, తిక్కవరం గ్రామాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు ఆయన చిత్ర పటానికి పూల మాలలువేసి ఘననివాళులు అర్పించారు. చిన్నమాచునూరు, తిక్కవరం గ్రామాలల్లో ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు హాజరయ్యారు. తిక్కవరంలో మాదుపూరు చంద్రబాబు, నెల్లూరు తిరుపతి నాయుడు, గంగినేని సుబ్బా రా యుడు, గంగినేని వెంకటేశ్వర్లు, హర్ష, శ్రీను, నాగేశ్వరావు, ప్రభాకర్, కొండయ్య, సుబ్బారాయుడు, మస్తాన్, రమణయ్య, భాస్కర్, చిన్నమ్మా చునూరులో టీడీపీ సీనియర్ నాయకులు పావులూరు వెంకట రామయ్య, తమాటం బాల గురువారెడ్డి, బ్రహ్మయ్య, రాంమోహన్, ఈశ్వరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్) తెలుగువారికి పర్యాయ పదంగా తెలుగు జాతిగా శ్వాసగా మారిన ఒకే ఒక నాయకుడు నందమూరి తారకరామారావు అని కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి సతీమణి కోటంరెడ్డి సంధ్యా తెలిపారు. విశ్వజనుల్లో తెలుగుజాతికి ఒక గుర్తింపు తెచ్చిన మహనీయులు ఎన్టీయార్ అని ఆమె కొనియాడారు. ఎన్టీయార్ వర్ధంతి సందర్భంగా సిటీ నియోజకవర్గంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన ఆశయాలను సాధించాలంటే టీడీపీ మరోసారి అధికారంలోకి రావాలని ఆమె ఆకాంక్షించారు. కాంగ్రెస్ దుష్ట పాలనకు ఎన్టీయార్ చరమగీతం పాడితే.. వైసీపీ అరాచక పాలనకు చంద్రబాబునాయుడు ఫుల్ స్టాప్ పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. అనంతరం అలంకార్ సెంటర్ లో అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు అజీజ్ తో కలిసి ఎన్టీయార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీలకు అతీతంగా అందరూ అభిమానించే వ్యక్తి ఎన్టీయార్ అని ఆమె కొనియాడారు. అనంతరం తనే మస్తాన్ ఆధ్వర్యంలో అన్నదానం, ఎన్టీయార్ నగర్‌లో నాగేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం, కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన నివాళి కార్యక్రమం, తెలుగు నాడు గోల్డ్ వర్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాత్సల్య తో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు.

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు జెడ్ శివప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు ఆయనకు నివాళులర్పిస్తున్నారన్నారు. గూడు, గుడ్డ నినాదంతో పేద ప్రజల జీవితాల్లో సమూల మార్పులు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేఅన్నారు. పక్కా ఇళ్ల నిర్మాణాన్ని దేశానికి పరిచయం చేసింది ఆయనే అని కొనియాడారు. హార్స్ పవర్ రూ.50కే ఏడాదంతా కరెంట్, రైతులకు వడ్డీ రాయితీ, సామాజిక పింఛన్లు, వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాల సృష్టికర్త అన్నారు. ఏపీలో పరిస్థితులు మళ్లీ గాడిలో పడటం ఎన్టీఆర్ దీవెనలతో టీడీపీ చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం సోమిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రాన్ని రాక్షసుడి కబంధహస్తాల నుండి కాపాడుకోవాలంటే అందరం కలిసి పోరాడి చంద్రబాబు నాయుడు ను గెలిపించి ఎన్టీఆర్ కలలుగన్న ఆంధ్ర రాష్ట్రాన్ని తిరిగి తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పనబాక భూలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు రాజా నాయుడు, పెంచల నాయుడు, సాబీరాన్, జలదంకి సుధాకర్, గోదపద్మ, అల్లాబక్షు పాల్గొన్నారు.



విశాలాంధ్ర- బిట్రగుంట: నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని బుధవారం బోగోలు అంబేద్కర్ కూడలి లో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చాయి. ఆ పార్టీ కావలి నియోజకవర్గం ఇన్చార్జి మాలెపాటి సుబ్బా నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం 500 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టీడీపీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వర రావు, నాయకులు లేళ్లపల్లి సుధీర్, కోదూరు వెంకటేశ్వర్లురెడ్డి , అన్నంగి ఆదిశేషయ్య, కోటవెంకారెడ్డి, ఎన్నా బత్తినవెంకటేశ్వర్లు, మాధవరావు, ఉదయ్, సురేష్ ఫిలిప్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- నెల్లూరు: సీతారామపురం మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ లో టీడీపీ మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం సర్పంచ్ భాగ్యకుమారి, టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జి వెంకటేశ్వర్లు, మాజీ జట్పిటీసి వెంకటేశ్వరరెడ్డి, బీసిసెల్ అధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, నాయకులు చంద్రరెడ్డి, పెద్దగౌస్, నేలటూరి జాషువా, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: నందమూరి తారక రామారావు27 వవర్ధంతి ని పురస్కరించుకొని ఏఎస్పేట మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లంపాటి కృష్ణారెడ్డి, కంచర్ల శ్రీధర్ నాయుడు, డాక్టర్ ఖాజా మియా, వాకిచర్ల బాబు, షేక్ సద్దాం హుస్సేన్, ఆ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముత్తుకూరు: నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు మండలం లోని పలుచోట్ల ఘనంగా బుధవారం నిర్వహిం చారు. మండలంలోని బ్రహ్మదే వన్ లో జరిగిన కార్యక్రమంలో టిడిపి మాజీ మండల ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దీనయ్య, నాయకులు అలిముత్తు, దుత్తపాడు సీనయ్య, పల్లాల కృష్ణయ్య స్థానికులు పాల్గొన్నారు.

మీ సాయంకాలాన్ని మరింత సరదాగా మార్చేందుకు
సరికొత్త కథాంశంతో 'శుభస్య శీఘ్రం' అంటూ వచ్చేస్తున్న జీ తెలుగు!

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంటుతో భిన్నమైన సీరియల్స్‌లో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ 'జీ తెలుగు'. కొత్తదనం నిండిన కామెడీ, డాన్స్, సింగింగ్ షోలు, ఆసక్తికర మలుపులతో సాగుతున్న సీరియల్స్ టెలివిజన్ రంగంలో దూసుకుపోతోంది. అదే ఉత్సాహంతో నూతన సంవత్సర, సంక్రాంతి కానుకగా ఇప్పుడు 'శుభస్య శీఘ్రం' అంటూ మరో కొత్త సీరియల్‌తో మీ ముందుకు రాబోతోంది. ఇది ఆర్థిక అసమానతలు, ఆత్మాభిమానం మధ్య జరిగే సంఘర్షణగా తెరకెక్కుతున్న ప్రేమకథ. మహేష్ బాబు- కృష్ణప్రియ ప్రధాన పాత్రలలో నటించిన 'శుభస్య శీఘ్రం'ఈ నెల23 నుంచి ప్రతిరోజూ రాత్రి7గంటలకు ప్రసారం కానుంది. ఒక మధ్య తరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుటుంబాన్ని ఆపదల నుండి ఎలా కాపాడుకుందనే ఆసక్తికర కథాంశంతో తెరకెక్కిన సీరియల్ 'శుభస్య శీఘ్రం'. కలవారి అబ్బాయి రాధాగోవింద్ మహేష్ కుటుంబ బాధ్యతలను తలకెత్తుకునే ధైర్యం గల ఆడపిల్ల కృష్ణగా కృష్ణప్రియ జీ కుటుంబంలోకి అడుగు పెడుతున్నారు. కుటుంబమే ప్రధానంగా భావించే హీరో జీవితంలో కృష్ణ ఎంట్రీ తో ఏం జరిగింది? ద్వేషంగా మొదలైన పరిచ యంలో ప్రేమ ఎలా చిగురించింది? ఉప్పు, నిప్పులా ఉండేవారిద్దరిని ప్రేమ ఎలా ఒకటి చేసింది? అనేది తెలుసుకోవాలంటే ఈ నెల 23 వరకు వేచి చూడా ల్సిందే.అంతేకాదు బుల్లితెరపై ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులను మెప్పిస్తున్న సాంద్ర జయచంద్రన్, భావన, ఉమాదేవి ఈ సీరియల్లో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'శుభస్య శీఘ్రం' ప్రారంభంతో మీ అభిమాన సీరియల్స్ 'దేవతలారా దీవించండి' సాయంత్రం 6 గంటలకు, 'రాధమ్మ కూతురు' సాయంత్రం 6:30 గంటలకు ప్రసారం కానున్నాయి. 'శుభస్య శీఘ్రం' జనవరి 23 రాత్రి 7 గంటలకు ప్రేక్షకులను అలరించేందుకు రానుంది.. మీ జీ తెలుగులో..

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో 10 ఏళ్లు పొడిగించాలి
- జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

విశాలాంధ్ర-ఉలవపాడు: జనవరి 23తో ముగుస్తున్న, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో 10 ఏళ్ల పాటు పొడిగించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఉలవపాడు వచ్చిన నీలం నాగేంద్రరావు అంబేద్కర్ కాలనీల వద్ద విలేకరులతో మాట్లాడారు. అసమాన సమాజంలో వెనుకబడిన కులాలకు ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని కచ్చితంగా సంక్షేమం కోసం మాత్రమే అమలు చేయాలన్నది అంబేద్కర్ రాజ్యాంగ సంకల్పం అన్నారు. పూనా వడంబడిక చర్చల్లోనే అణగారిన కులాలకు ప్రత్యేక నిధులు కేటాయింపుపై అంబేద్కర్ మాట్లాడా రన్నారు. ఇందిరాగాంధీ ప్రత్యేక నిధులు కోసం చట్టం చేసినప్పటికీ, దేశంలో ఏ రాష్ట్రం ఈ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళితుల ఆందోళనతో 2013 జనవరి 23న అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ప్రారంభించాడన్నారు. పదేళ్లపా టు అమలులో ఉండే ఈ చట్టం పరిధిలో ఖర్చు చేయాల్సిన నిధుల్ని నిసిగ్గుగా దారి మళ్లించారన్నారు. ఈ పదేళ్లలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వినియోగంపై జగన్ ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు చట్టాన్ని మరో 10 ఏళ్లపాటు పొడిగించేందుకు అసెంబ్లీని సమావేశపరచాలని, అసెంబ్లీలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయుకులు తానికొండ ఆనంద్ వేలూరి శ్రీనివాస్ రావు ఎద్దు రామారావు పాల్గొన్నారు.

బీసీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తాం: బీజేపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసిలను చిన్న చూపు చూస్తోందని గత మూడున్నర సంవత్సరాలుగా బీసీలకు ఎటువంటి రుణాలు కానీ, ఉద్యోగ ఉపాధి శిక్షణ అవకాశాలు కానీ కల్పించలేదన్నారు. బీసీ రుణాలు ఎక్కడా ఇవ్వలేదన్నారు. జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప వారికి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని దుయ్యబట్టారు. నెల్లూరు జిల్లాలో గతంలో 150 వరకు ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్ లను ఈరోజు 70 కి తగ్గించారని వాటిలో సైతం కనీస వసతులు కరువయ్యాయని అద్దె భవనాలలో అరకొర వసతులతో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కుల వృత్తుల వారికి సైతం నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించకుండా వారికి ఎలాంటి సహాయ సహకారాలు చేయకుండా కులవృత్తులను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. వారి స్థానంలో బడా కార్పొరేట్ వ్యాపార సంస్థలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలతో కుల వృత్తులను కబ్జా చేసి ఆ ఉత్పత్తులను అత్యధిక రేట్లకు అమ్ముతున్నారన్నారు. తద్వారా బీసీలు క్రమంగా కులవృత్తులను కోల్పోతున్నారని జీవనాధారం లేక నాన అవస్థలు పడుతున్నారన్నారు. బీసీ నిరుద్యోగ యువత ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కనీసం రుణ సదుపాయాలు కూడా లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఇకనైనా స్పందించి బీసీ కార్పొరేషన్ నిధులను మంజూ రు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చే యాలని కుల వృత్తులను, ఉత్ప త్తులను ప్రోత్సహించాలని డిమాం డ్ చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే బీసీ నాయకులను, బీసీ విద్యార్థి యువజన సంఘ నాయకులను, కుల సంఘ నాయకులను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బ్యంగి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు డి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు తిరకాల వేణు గౌడ్, పడాల సురేష్, చిలకా ప్రవీణ్, మారం కృష్ణ, విద్యార్థి సంఘనాయకులు ఆదిత్య సాయి, లీలా మోహన్ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.